367)శ్రీ

ప॥ దైవమా నీ వొక్కడివే దక్కినధనముగాక । యీవలానావలా మఱి యెంచ నే మున్నది ॥

చ॥ పుట్టినవారికెల్లా పొత్తులది జగము । మెట్టికూచుండేయరగు మేదినియల్లా ।
బట్టబయటిభోగాలు బంతికూటిబోజనాలు । పట్టి తమవని యేరుపరచ నే మున్నది ॥

చ॥ పంచుకొన్నభాగాలు పంచమహాభూతాలు । పంచేంద్రియములే పరివారాలు ।
యెంచి నడచేకాలమే యిందరికి నుంబళి । తెంచి యెచ్చుకుందు లిందు దెలుప నే మున్నది ॥

చ॥ మనోవికారాలు మానుషపుటెఋకలు । వినోదమాత్రాలు వేడుకలెల్లా ।
యెనలేనిశ్రీవేంకటేశ నీమహిమ లివి । వెసగా ముందర విన్నవించ నే మున్నది ॥